క్లుప్తంగా

29న 'చలో హైదరాబాద్'



సిరికొండ: కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 29న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఖాజామోహీనోద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్లను ఆ విష్కరించారు. నాయకులు గంగన్న, పద్మ, బాలయ్య, కారల్‌మార్క్స్, భూమేష్, గులాంహుస్సేన్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలో గురువారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దాసు పంచాయతీ కార్మికులతో కలిసి చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు సొప్పరి గంగాధర్, గోపి, శేఖర్, రాజన్న, సాయన్న, గంగాధర్ పాల్గొన్నారు.

కార్యదర్శులకు ఆర్డర్ కాపీల అందజేత



జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా నియమించింది. ఈమేరకు గురువారం ఎంపీవో బ్రహ్మానందం వారికి ఆర్డర్ కాపీలను అందజేశారు. కార్యదర్శులు అనిల్, హరీష్, శ్రీనివాస్, ప్రవీణ్, జయంత్ ఉన్నారు.

ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలి



నిజామాబాద్‌నాగారం: మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులను గుర్తించి సముచిత న్యాయం కల్పించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. ఎక్కువ శాతం ఉన్న బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించలన్నారు. మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు పోశెట్టి, సీనియర్ నాయకులు ఈర్ల శేఖర్, సాయి కుమార్, గిరిదార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన పార్టీలను ఓడించాలి



ఖలీల్‌వాడి: ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిన బీఆర్‌ఎస్‌ను ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు పేర్కొన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌ల బస్వా గార్డెన్‌లో గురువారం పార్టీ ఉత్తర తెలంగాణ జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ.. ఉపాధి హామీ నిధులను తగ్గించిన బీజేపీకి, హామీలను నెరవేర్చని బీఆర్‌ఎస్‌ను ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓడించాలన్నారు. నాయకులు వెంకట్రాములు, రాఘవులు, చక్రపాణి, వై. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ధర్పల్లి: మండలంలోని నడిమితండాలో గురువారం పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేష్‌రెడ్డి పార్టీ కండువాను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని ఆయన కోరారు. మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, నాయకులు బాల్ నర్సయ్య, శ్రీనివాస్, గంగారెడ్డి పాల్గొన్నారు.

నల్లవెల్లి రోడ్డుకు నిధుల మంజూరు



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో గురువారం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కోయిలకొండ వాగు వరకు రోడ్డు కోసం పంచాయతీరాజ్ నిధుల నుంచి రూ. కోటి 30లక్షలు మంజూరైనట్లు డీఈ కిషన్ గురువారం తెలిపారు. గురువారం రోడ్డును ఏఈ శంకర్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

వీధి విక్రయాలపై ప్రత్యేక సర్వే!

- నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికే..
- మున్సిపల్ అధికారుల కార్యాచరణ



నగరంలోని గాంధీ గంజ్ రహదారి వెంబడి కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు (ఫైల్)

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు రోడ్లపై కూరగాయల విక్రయాలు జరగడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో నగరంలో ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వీధుల్లో ప్రత్యేకంగా షెడ్ల ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు కార్యచరణ రూపొందిస్తున్నారని సమాచారం. ఇందుకోసం మున్సిపల్ అధికారులు ప్రత్యేక సర్వే చేపట్టారు. వారం రోజుల్లో నగరంలోని 50 చోట్ల క్రయవిక్రయాలు జరుపుకునేలా ఉండేందుకు స్థలాల కోసం సర్వే చేసి గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఒక్కో ప్రాంతంలో 50 మంది కూర్చుండి కూరగాయలు అమ్ముకునే విధంగా ప్రభుత్వ స్థలాలు గుర్తించే పనిలో ఉన్నారు.

రైతు బజార్లు అంతంతే..

నగరంలో కూరగాయలు అమ్ముకుని జీవనం సాగించే వారి సంఖ్యలో వేలల్లో ఉంది. నగరంలో ఉన్న పూలాంగ్, సుభాష్‌నగర్‌లోని రైతుబజార్‌లో అంతంత మాత్రంగానే విక్రయాలు జరుపుతున్నారు. వీక్లీమార్కెట్‌లో ఉన్న డీఎస్ మార్కెట్ సైతం సక్రమంగా తెరవడం లేదు. దీంతో నగరంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి కూరగాయలు అమ్ముకునే రైతులు, మహిళలు రోడ్ల మీదే విక్రయాలు జరుపుతున్నారు. ప్రతినిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలోని గోదాంరోడ్, వీక్లీ మార్కెట్, పాతగంజ్, కంఠేశ్వర్, వినాయక్‌నగర్, ఆర్యనగర్, వర్నిరోడ్, ఆర్‌ఆర్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై కూరగాయలు, పండ్లు అమ్ముతున్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

నగరంలో 50 చోట్ల..

రోడ్ల మీద కూరగాయలు అమ్మకుండా ఉండేందుకు ప్రత్యేకంగా స్థలాల గుర్తింపు కోసం మున్సిపల్ అధికారులు సర్వే చేయనున్నారు. నగరంలోని 50 చోట్ల 50 మంది ఒకే ప్రాంతంలో కూర్చుండి క్రయవిక్రయాలు జరిపేలా కార్యాచరణ రూపొందించనున్నారు. నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలోని పాలిటెక్నిక్ ప్రహరీ వద్ద, ఆర్యనగర్‌లోని అంజనేయస్వామి విగ్రహం ప్రాంతంలో, నాందేవాడ సహా ఇలా ప్రధాన రహదారులు, చౌరస్తాల పక్కన షెడ్లు వేసి, కూరగాయలు విక్రయించేలా స్థలాలు గుర్తిస్తున్నారు. దీంతో పాటు నగరంలో ఉన్న 60 డివిజన్లల్లో ఉన్న ప్రధాన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రశాంత వాతావరణంలో కూరగాయలు క్రయవిక్రయాలు జరిగేలా స్థలాల సర్వే చేపట్టుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో షెడ్డుల ఏర్పాటు చర్యలు తీసుకోనున్నారు. వారం రోజుల్లో సర్వే ప్రక్రియ ప్రారంభిస్తారని సమాచారం.

చంద్రయాన్-3 విజయోత్సవాలు





నమూనా ఉపగ్రహంతో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు.. సిద్ధార్థ పాఠశాలలో..

నిజామాబాద్అర్బన్/జక్రాన్‌పల్లి: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ప్రయోగించిన 'చంద్రయాన్-3' విజయవంతం కావడంతో ప్రజలు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. నిజామాబాదర్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో యువకులు, విద్యార్థులు, ప్రజలు టపాసులు కాలుస్తూ, సంబురాలు చేసుకున్నారు. అలాగే పలు పాఠశాలల్లో ఇస్రో, చంద్రయాన్ అక్షరాల ఆకారంలో కూర్చొని, ఇస్రోకు అభినందనలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని నిశిత డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులు నమూనా ఉపగ్రహంతో విజయోత్సవాలు జరుపుకున్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో సరస్వతి మోడల్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కలిగోట్ సిద్ధార్థ పాఠశాల, ఎంపీపీఎస్ సంతోష్ నగర్ పాఠశాల విద్యార్థులు ఇస్రో ఆకారంలో కూర్చుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. జాతీయ జెండాను పట్టుకుని ర్యాలీ చేపట్టారు.

రాష్ట్రంలో బీజేపీకి అధికారం కట్టబెట్టాలి



నల్లవెల్లి బీజేపీ మండల స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న అస్సాం ఎమ్మెల్యే తరంగా గొగొయ్

ఇందల్వాయి: తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో బీజేపీకి అధికారం కట్టబెట్టాలని అస్సాం ఎమ్మెల్యే తరంగా గొగొయ్ పేర్కొన్నారు. మండలంలోని నల్లవెల్లి గ్రామంలో గురువారం బీజేపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై, మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రజల్ని అన్ని రకాలుగా మోసం చేస్తూ పాలన సాగిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, సుస్థిర పాలన అందించే బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. మండలాధ్యక్షుడు రాజన్న, సవిత, గన్నారం సర్పంచ్ మోహన్ రెడ్డి, నాయకులున్నారు.

ప్రజలకు సేవ చేయడానికే ప్రజాప్రతినిధులు

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్





అకుల కొండూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి.. నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్‌రూరల్: ప్రజలకు సేవలు అందించడానికే ప్రజాప్రతినిధులు ఉన్నారని రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని అకుల కొండూర్ గ్రామంలో గురువారం మహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరు సంతోషంగా ఉన్నారన్నారు. సర్పంచ్ అశోక్, జెడ్పీటీసీ జగన్, ఎంపీపీ అనుష ప్రేమ్‌దాస్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సుధీర్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానాలు..

తెయూ(డిచ్‌పల్లి)/నిజామాబాద్‌రూరల్/నిజామాబాద్‌నాగారం: రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ పదోన్నతుల విషయమై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు ఎమ్మెల్యేను సన్మానించారు. మల్కాపూర్‌తండా రైతులు, ఎంపీపీ బానోత్ అనుష ప్రేమ్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. నిజామాబాద్ గంజ్ మార్కెట్‌లో కూరగాయలను అమ్మే విధంగా గుర్తింపుకార్డులు ఇవ్వాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

నిధుల ప్రొసీడింగ్ కాపీల అందజేత

నిజామాబాద్‌రూరల్/డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూరల్ మండలం ధర్మారం (ఎం)గ్రామానికి చెందిన ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.7.50 లక్షలు నిధుల ప్రొసీడింగ్ ఆర్డర్స్ పత్రాలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. అలాగే డిచ్‌పల్లి మండలం లింగసముద్రంలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినట్లు ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. వీడీసీ సభ్యులకు నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. జెడ్పీటీసీ జగన్, దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చింత శ్రీనివాసరెడ్డి, శక్కరికొండ కృష్ణ, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

'జూనియర్'లోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నూతనంగా మంజూరైన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పీడీఎస్‌యూ - పీవైఎల్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీగా తరలివచ్చి డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయినాథ్ మాట్లాడుతూ.. విక్టోరియా హాస్పిటల్ ఆవరణలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే అమ్మాయిలకు భద్రత ఉండదని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు పవన్, సునీల్, నరేష్, అరుణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం



నల్లవెల్లిలో మాట్లాడుతున్న డా భూపతి రెడ్డి

ఇందల్వాయి: అమలు కాని హామీలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ, రూరల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా.భూపతిరెడ్డి ఆరోపించారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్లవెల్లి గ్రామంలో పర్యటించారు. కుటుంబ పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని దోచుకుంటున్నా బీఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రజలు ఓడించాలన్నారు. కాంగ్రెస్ పాలనకు స్వాగతం పలకాలని అన్నారు. కిసాన్‌ఖేత్ జిల్లా అధ్యక్షుడు మొప్ప గంగారెడ్డి, డీసీసీ ప్రదాన కార్యదర్శి బాస్కర్ రెడ్డి, నవీన్ గౌడ్, లక్ష్మి, వెంకట్‌రెడ్డి, మోహన్, గంగారెడ్డి, బాబురావు ఉన్నారు.

నియామకం..

జాగృతి గ్రామ కమిటీలు..

డిచ్‌పల్లి: మండలంలోని పలు గ్రామాల జాగృతి కమిటీలను నియమించారు. డిచ్‌పల్లి గ్రామ కన్వీనర్ నవీన్, కోకన్వీనర్ రాజన్న, రాంపూర్ గ్రామ కన్వీనర్ శంకర్, మిట్టాపల్లి కన్వీనర్ ప్రశాంత్, కోకన్వీనర్ రవితేజ, మిట్టాపల్లి తండా కన్వీనర్ నాందేవ్ నాయక్, కోకన్వీనర్ కృష్ణనాయక్‌లకు గురువారం రూరల్ కన్వీనర్ మల్లెల సాయిచరణ్ నియామక పత్రాలు అందజేశారు.

ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా విజయ్

ఖలీల్‌వాడి: నగరానికి చెందిన 49 డివిజన్ కార్పొరేటర్ మొట్ట విజయ్ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య గురువారం నగరంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. నాయకులు శివ ప్రసాద్, బంటు రాము, శీల శ్రీనివాస్, కిషోర్, బాస వెంకటేష్, ఆశిష్ ఉన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శులు..

ఖలీల్‌వాడి: బీజేపీ జిల్లా కార్యదర్శిలు, జిల్లా అధికార ప్రతినిధులు, జిల్లా కార్యవర్గ సభ్యులను గురువారం జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య నియమించారు. జిల్లా కార్యదర్శులుగా గంగోని సంతోష్, అబ్బి గంగారాం, జిల్లా అధికార ప్రతినిధులు బుస్సాపూర్ శంకర్, వీరమంచి ప్రమోద్, శ్రీనివాస్ శర్మ, జిల్లా కార్య వర్గ సభ్యులుగా నోముల శ్రీధర్‌రెడ్డి, పెరంబదూర్ గిరిస్వామి, సరసం చిన్నారెడ్డి, మేక బాగారెడ్డి, ఎండీ రషీద్, అమ్రాద్ గంగాధర్(బోధన్), స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రాజెక్ట్ చైర్మన్‌గా వీరేశం నియమితులయ్యారు.

'పటాన్‌చెరువు' ఇన్‌చార్జిగా మానాల

ఖలీల్‌వాడి: ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ముఖ్య అతిథులుగా వచ్చే చేవెళ్ల ప్రజాగర్జన సభ స్థలిని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం పటాన్‌చెరువు కార్యక్రమ ఇన్‌చార్జిగా డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డిని ఆయన నియమించారు.

ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలు

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్ రద్దు చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు ఏఎన్‌ఎంలతో కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించి, నోటిఫికేషన్ కాపీలను దహనం చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమాండ్లు మాట్లాడుతూ.. ఏఎన్‌ఎంలు సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే చర్చలకు పిలిచి సెకండ్ ఏఎన్ ఎంల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సంధ్యారాణి, భాగ్యమ్మ, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



తీజ్ వేడుకల్లో పాల్గొన్న భూపతిరెడ్డి



అస్సాం ఎమ్మెల్యే తరంగా గొగొయ్

సిరికొండ: మండలంలోని పాకాల గ్రామంలో గురువారం ప్రజలు తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజనులు జగదాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి, అస్సాం రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే తరంగా గొగొయ్ వేర్వేరుగా పాల్గొన్నారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, గిరిజనులతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో తండాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28నుంచి స్పెషల్ డ్రైవ్ ఫేజ్ ప్రారంభమవుతుందన్నారు. బీఏ సీబీసీఎస్ (ఇంగ్లీష్ మీడియం), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) సీబీసీఎస్ (ఇంగ్లీష్ మీడియం), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్) సీబీసీఎస్ (ఇంగ్లీష్ మీడియం), బీఎస్సీ ఫిజికల్ సైన్స్ సీబీసీఎస్ ఇంగ్లీష్ మీడియం కోర్సుల్లో 60చొప్పున సీట్లు ఉన్నాయన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,950	వెండి (కిలో)	77,700
22 క్యారెట్స్	56,250		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
జెర్రిసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 గాండివధారి అర్జున(తెలుగు)-10.40 1.30,4.30,7.30,10.30

స్క్రీన్-2 కింగ్ ఆఫ్ కొత్త (తెలుగు)-9.50,4.15
జైలర్(తెలుగు)-1.05 7.35
గదర్-2(హిందీ)- 10.45

స్క్రీన్-3 బెదురులంక(తెలుగు)-10.40
డ్రీమ్ గ్లర్-2(హిందీ)-1.40, 4.25, 10.25
కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)-7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కోక్(తెలుగు)- 10.05
గాండివధారి అర్జున(తెలుగు)-1.40 4.40,7.40,10.40

స్క్రీన్-2 జైలర్(తెలుగు)- 12.00 10.00
గదర్-2(హిందీ)-3.25
డ్రీమ్‌గ్లర్(హిందీ)-7.00

స్క్రీన్-3 గాండీవధారి అర్జున(తెలుగు)-9.50
డ్రీమ్ గ్లర్-2(హిందీ)-12.50
కోక్(తెలుగు)-3.50 10.20

స్క్రీన్-4 డ్రీమ్ గ్లర్-2(హిందీ)-10.20 10.30
అఖిలా(హిందీ)-4.30
బెదురులంక-2012(తెలుగు)-1.20 7.20

దేవి గాండివధారి అర్జున(తెలుగు)

నటరాజ్ బెదురులంక(తెలుగు)

లలితామహల్ కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)

విజయ్ జైలర్(తెలుగు)

సంక్షిప్తం

ఉద్యోగ భద్రత కల్పించాలి

నిజామాబాద్అర్బన్: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గిరిరాజ్ కళాశాల అతిథి అధ్యాపకులు గురువారం సీఎం కేసీఆర్‌కు ఉత్తరాలు రాశారు. దుబ్బ తపాలా శాఖ కార్యాలయంలో ఉత్తరాలను పంపారు.

డిచ్‌పల్లి సీఐకి సన్మానం

డిచ్‌పల్లి: నిరుద్యోగులను మోసం చేసిన బషీర్‌ను అరెస్టు చేసి జైలుకు పంపించిన డిచ్‌పల్లి పోలీసులను ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు అభినందించారు. ఈమేరకు గురువారం డిచ్‌పల్లి సీఐ కృష్ణను సత్కరించారు.

పశువులకు టీకాలు

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశువైద్యాధికారి బాబురావు గురువారం వేశారు. సర్పంచ్ సరోజదరిసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సర్పంచ్ జక్కం చంద్రకళా బాల్‌కిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఇందల్వాయి: ధర్మసమాజ్ పార్టీ బలోపేతానికి ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని పార్టీ వ్యవస్థాపకుడు శారద విశ్వరథన్ మహారాజ్ కి గురువారం అందించారు. పార్టీకి తన మద్దతు ఉంటుందన్నారు.

స్నేహ సొసైటీలో ఎన్‌ఆర్‌ఐ జన్మదిన వేడుకలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని స్నేహసొసైటీలో జిల్లాకు చెందిన ఎన్‌ఆర్‌ఐ నోముల రాంచందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం చేసుకున్నారు. అనంతరం స్నేహసొసైటీకి రూ. 1లక్ష ఆర్థిక సహాయం అందజేశారు.

బ్రహ్మకుమారీ సంస్థ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ సిటీ: తెలంగాణ రాష్ట్ర శివసేన(యూబీటీ) పార్టీ ఉత్తర తెలంగాణ ఇన్‌చార్జిగా నియమితులైన పన్నంవార్ శ్రీహరిని గురువారం బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సన్మానించారు. సంస్థ ఇందూర్ సెంటర్ ఇన్‌చార్జి వనజ బహెన్‌జీ, మారుతి ఉన్నారు.

ప్రకాష్ అంబేడ్కర్‌ను కలిసిన నాయకులు

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో అక్టోబర్‌లో నిర్వహించే మాలల సభకు హాజరు కావాలని గురువారం ముంబైలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మునిమనువడు ప్రకాష్ అంబేడ్కర్‌ను జిల్లా మాలమహానాడు ప్రతినిధులు కలిసి విన్నవించారు. ఎడ్ల నాగరాజు, అనంపల్లి ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

సిరికొండ: మండలంలోని రావుట్ల, న్యావనంది గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రవిందర్‌రావు గురువారం తనిఖీ చేశారు. ఓటరు జాబితాలను వెరిఫికేషన్ చేయాలని, కొత్త ఓటరు దరఖాస్తులు వస్తే తీసుకోవాలని బీఎల్‌వోలను తహసీల్దార్ ఆదేశించారు.

అర్బన్ అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ నియోజవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రూ.950 కోట్లతో అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయో స్పష్టం చేయాలన్నారు. బీఆర్‌ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.